క్లుప్తంగా

డెంగీ పట్ల అప్రమత్తంగా ఉండండి

మామిడికుదురు: డెంగీ వ్యాధి పట్ల అప్రమత్తంగా ఉండాలని రాజోలు యూనిట్ ఆఫీసర్ యెరుబండి ఆదినారాయణ సూచించారు. జాతీయ డెంగీ మాసోత్సవాల్లో భాగంగా మంగళవారం లూటుకుర్రు పీహెచ్‌సీ పరిధిలో డాక్టర్ కె.సత్యవతి ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. డెంగీ వ్యాధిపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ర్యాలీలో ఎంపీహెచ్‌ఈఓ డీవీవీ ప్రసాద్, హెల్త్ సూపర్‌వైజర్ సీహెచ్ రాజేంద్రబాబు, హెల్త్ అసిస్టెంట్లు, ఏఎన్ఎంలు, ఆశాలు పాల్గొన్నారు.

ఎస్సై నరేష్‌కు అభినందనలు

ఆలమూరు: స్థానిక పోలీసుస్టేషన్ ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన ఎస్సై జి.నరేష్‌ను మండల పాస్టర్స్ ఫెలోషిప్ ఘనంగా సత్కరించింది. ఉంద్రాసపు సుందరం విజయం ఆధ్వర్యంలో మండల పాస్టర్ ఫెలోషిప్ అధ్యక్షుడు ఎలీషారాజ్ తదితరులు ఎస్సైను కలసి దుశ్శాలువా, పూలమాలలు వేసి అభినందనలు తెలిపారు. అలాగే మండల జర్నలిస్టు యూనియన్ సభ్యులందరూ ఎస్సై నరేష్‌ను సత్కరించారు.

ఉద్యాన పంటల సాగుకు ప్రోత్సాహం

ఆలమూరు: మండలంలో ఉద్యాన పంటలు సాగు చేసే రైతులకు ఎన్ఆర్‌జీఈఎస్ పథకం ద్వారా రాష్ట్ర ప్రభుత్వం తగిన ప్రోత్సాహం అందిస్తుందని ఎంపీడీఓ ఎ.రాజు, చింతలూరు నీటి సంఘం అధ్యక్షుడు గారపాటి శ్రీనివాసరావు అన్నారు. జొన్నాడలో ఉద్యాన రైతు తాడి సూర్యప్రభకు చెందిన భూమిలో మంగళవారం వారు తైవాన్ జాతికి చెందిన జామ మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించారు. సర్పంచ్ కట్టా శ్రీనివాస్, ఏపీఓ జి.అరుణకుమారి పాల్గొన్నారు.

అంతర పంటలుగా పండ్ల తోటలు పెంచాలి

కొత్తపేట: కొబ్బరి తోటలు, ఇతర పొలాల్లో పండ్ల తోటలు పెంచాలని ఎంపీడీఓ పీఎస్ నరేష్ కుమార్, ఖండ్రిగ సర్పంచ్ దూనబోయిన నవదీప రైతులకు సూచించారు. మండలంలోని ఖండ్రిగ గ్రామ పంచాయతీ పరిధిలో ఉపాధి హామీ పథకం కింద ఉద్యాన రైతులు పొలాల్లో పండ్ల తోటలు పెంపకం కార్యక్రమాన్ని మంగళవారం సర్పంచ్ నవదీప ప్రారంభించారు.

పాన్, కూల్ డ్రింక్స్ షాపులపై పోలీసుల రైడ్

సఖినేటిపల్లి: మండలంలో నిర్వహిస్తున్న పాన్, కూల్‌డ్రింక్స్ షాపులపై మంగళవారం స్థానిక పోలీసులు రైడ్ చేశారు. ఎస్సై కె.దుర్గా శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఈ రైడ్ నిర్వహించారు. సిగరెట్లు, గుట్కా ప్యాకెట్లు అమ్ముతున్న షాపులపై పోలీసులు రైడ్ చేశారు. షాపు యజమానులకు ఒక్కొక్కరికీ రూ.200 చొప్పున మొత్తం ఎనిమిది మంది షాపు యజమానులకు రూ.1600 జరిమానా విధించినట్టు ఎస్సై తెలిపారు.

బడ్డీ షాపుల తనిఖీ

రావులపాలెం: కోప్టా చట్టం ప్రకారం పాఠశాలలు, కళాశాలలకు వంద మీటర్ల పరిధిలో ఉన్న బడ్డీ షాపుల్లో ఎటువంటి పొగాకు సంబంధిత పదార్థాలు విక్రయించరాదని సీఐ శేఖర్‌బాబు అన్నారు. ఈ మేరకు సిగరెట్లు, గుట్కా, పాన్ మసాలాలను స్వాధీనం చేసుకుని విక్రయదారులకు జరిమానా విధించినట్టు సీఐ తెలిపారు.

రేపటికల్లా సర్వే పూర్తి చేయాలి

మామిడికుదురు: పీ–4 సర్వేను గురువారానికల్లా పూర్తి చేయాలని మండల ప్రత్యేకాధికారి, డీఎల్‌డీఓ జె.వేణుగోపాల్ సూచించారు. మామిడికుదురు మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం సచివాలయ ఉద్యోగులు, కార్యదర్శులతో సర్వే నిర్వహణపై సమీక్షించారు. సర్వే పూర్తి చేసిన తర్వాతే బదిలీ అయిన ఉద్యోగులను రిలీవ్ చేయడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా సర్వే పూర్తి చేయాలన్నారు.

చెత్త లేకుండా బాధ్యత తీసుకోవాలి

మామిడికుదురు: ప్రతి గ్రామంలోనూ చెత్త నిల్వ ఉండకుండా పంచాయతీ కార్యదర్శులు బాధ్యత తీసుకోవాలని డీపీఓ డి.శాంతాలక్ష్మి సూచించారు. మామిడికుదురులో మంగళవారం డీపీఓ పర్యటించారు. గ్రామంలో నిర్వహిస్తున్న పారిశుధ్య పనులను పరిశీలించారు. అమలాపురం డీఎల్పీఓ బొజ్జిరాజు ఈదరాడ గ్రామంలో పర్యటించారు. అక్కడ చేపట్టిన పారిశుధ్యం పనులను పరిశీలించారు. ఆయా కార్యక్రమాల్లో పంచాయతీ కార్యదర్శులు కృష్ణాజీ, పీవీఆర్‌కే రాజు పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ యువతి మృతి

అంబాజీపేట: గంగలకుర్రు అగ్రహారం శివారు పీర్మాయిపాలెం రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్న యువతి సోమవారం రాత్రి కాకినాడ ప్రభుత్వాస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందింది. ఆమె సోదరుడు సిద్ది వినయ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు హెచ్‌సీ వి.సత్యనారాయణ తెలిపారు.

మరో ఘటనలో..

తను ఒంటరిగా జీవిస్తూ మరొకరిని ఇబ్బందులకు గురి చేయడం ఇష్టం లేక పురుగుమందు తాగిన వృద్ధుడు.. చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. చిరతపూడికి చెందిన దార్లంక సత్యనారాయణ (75) ఈ నెల 5న పురుగుల మందు తాగి వాంతులు చేసుకున్నాడన్నారు. బంధువులు వెంటనే కొత్తపేట ప్రభుత్వాస్పత్రికి తరలించగా మెరుగైన చికిత్స కోసం రాజమండ్రి ప్రభుత్వాస్పత్రికి తీసుకువెళ్లారు. అక్కడ చికిత్స పొందుతూ సత్యనారాయణ మృతి చెందాడన్నారు. మృతుడి అన్న కుమారుడు దార్లంక గోపీకృష్ణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు హెడ్ కానిస్టేబుల్ బి.శ్రీనివాసరావు తెలిపారు.



మలికిపురంలో రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాల వేస్తున్న మాజీ మంత్రి గొల్లపల్లి సూర్యారావు



ఆలమూరులో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న పార్టీ నేతలు, అభిమానులు



కొత్తపేటలో వైఎస్సార్‌కు నివాళులర్పిస్తున్న దేవిడ్‌రాజు, గంగాధరరావు, ముత్యాల తదితరులు



పాదలాడలో వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు, కార్యకర్తలు

రైతు బాంధవుడు వైఎస్సార్



రావులపాలెంలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న జిల్లా అధ్యక్షుడు చిర్ల జగ్గిరెడ్డి, పార్లమెంటరీ పరిశీలకురాలు జక్కంపూడి విజయలక్ష్మి తదితరులు



పి.గన్నవరంలో రాజశేఖరరెడ్డి బర్త్‌డే కేకు కట్ చేస్తున్న జెడ్పీ చైర్మన్ విప్పర్తి వేణుగోపాలరావు, కోఆర్డినేటర్ గన్నవరపు శ్రీనివాసరావు



విలసలో కుష్ఠు రోగులకు పండ్లు, దుస్తులు పంపిణీ చేస్తున్న కోఆర్డినేటర్ గన్నవరపు

- వాడవాడలా జయంతి వేడుకలు
- నివాళులర్పించిన నేతలు
- 14 మంది రైతులకు ఘన సత్కారం
- రోగులకు పండ్లు, రొట్టెల పంపిణీ

రావులపాలెం: పేదల ఆరోగ్య ప్రదాత, రైతు బాంధవుడు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి అని పేద ప్రజల గుండెల్లో చిరకాలం నిలిచిపోయేలా పాలన అందించిన ఆయన అడుగుజాడల్లో అందరం నడవాలని వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి, అమలాపురం పార్లమెంటరీ నియోజకవర్గ పరిశీలకురాలు జక్కంపూడి విజయలక్ష్మి అన్నారు. వైఎస్సార్ జయంతి సందర్భంగా రావులపాలెం కాపు కల్యాణ మండపంలో మంగళవారం నిర్వహించిన కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. తొలుత వైస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారు మాట్లాడుతూ రాజశేఖరరెడ్డి జయంతిని రైతు దినోత్సవంగా జరుపుకోవడం ఎంతో ఆనందమన్నారు. పేద ప్రజలకు ఎన్ని విధాలుగా మేలు చేయొచ్చు చేసి చూపిన మహనీయుడు వైఎస్సార్ అని, ఆయన తీసుకువచ్చిన అభివృద్ధి, సంక్షేమ పథకాలతో ఎందరో పేద, మధ్యతరగతి ప్రజలు లబ్ధి పొందారని వారందరి గుండెల్లో రాజశేఖరరెడ్డి చిరస్థాయిగా నిలిచిపోతారన్నారు. ఆయన సీఎంగా ఉన్నప్పుడు అనేక పథకాలు తీసుకువచ్చి రైతులకు, విద్యార్థులకు, పేదలకు, రోగులకు వెన్నుదన్నుగా నిలిచారన్నారు. అనంతరం 14 మంది రైతులను శాలువాలు, పూలమాలలతో సత్కరించి వారి సమక్షంలో వైఎస్సార్ బర్త్‌డే కేకు కట్ చేసి రైతులకు తినిపించారు. అలాగే వారికి పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కొత్తపేట నియోజకవర్గ పరిశీలకుడు సిరిపురపు శ్రీనివాసరావు, అముడా మాజీ చైర్మన్ గొల్లపల్లి డేవిడ్ రాజు, జెడ్పీటీసీ సభ్యులు కుడిపూడి శ్రీనివాసరావు, గూడపాటి రమాదేవి, బోనం సాయిబాబు, తోరాటి లక్ష్మణరావు, కొత్తపేట ఎంపీపీ మార్గాన గంగాధరరావు, మండల కన్వీనర్లు తమ్మన శ్రీను, ముత్యాల వీరభద్రరావు, కనుమూరి శ్రీనివాసరాజు పాల్గొన్నారు.

పేదల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన వైఎస్సార్: జెడ్పీ చైర్మన్ విప్పర్తి, కోఆర్డినేటర్ గన్నవరపు

పి.గన్నవరం: పేదల అభ్యున్నతికి కోసం నిరంతరం శ్రమించిన దివంగత రాజశేఖరరెడ్డి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచారని జెడ్పీ చైర్మన్ విప్పర్తి వేణుగోపాలరావు, పి.గన్నవరం నియోజకవర్గ వైఎస్సార్ సీపీ కోఆర్డినేటర్ గన్నవరపు శ్రీనివాసరావు అన్నారు. స్థానిక అక్విడెక్టు పార్కులో పార్టీ మండల శాఖ అధ్యక్షుడు యన్నాబత్తుల ఆనంద్ ఆధ్వర్యంలో రాజశేఖరరెడ్డి జయంతి నిర్వహించారు. ఆయన విగ్రహానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారు మాట్లాడుతూ రాజశేఖరరెడ్డి ఆశయాల సాధనకు జగన్ నిరంతరం శ్రమిస్తున్నారని అన్నారు. మాజీ ఎమ్మెల్యే పాముల రాజేశ్వరీదేవి, మందపాటి కిరణ్ కుమార్ మాట్లాడుతూ జగన్‌ను అధికారంలోకి తీసుకు రావడమే లక్ష్యంగా పార్టీ శ్రేణులు పని చేయాలని అన్నారు. మూడు రోడ్ల సెంటర్లో అంబేడ్కర్ విగ్రహానికి నివాళులు అర్పించారు. అనంతరం ఆనంద్ ఆధ్వర్యంలో స్థానిక సీహెచ్‌సీలో రోగులకు గన్నవరపు పాలు, పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. పార్టీ నాయకులు నక్కా వెంకటేశ్వరరావు, అడ్డగళ్ల వెంకట సాయిరామ్, దొమ్మేటి వెంకట శివరామన్, పితాని నర్సింహారావు, మెల్లం మహాలక్ష్మి ప్రసాద్, సాధనాల రమేష్, దొమ్మేటి దుర్గారావు, మద్దుల వరలక్ష్మి, సర్పంచ్‌లు తదితరులు పాల్గొన్నారు.

పేదల పెన్నిధి వైఎస్సార్

అయినవిల్లి: నిరుపేదల పెన్నిధిగా దివంగత వైఎస్సార్ నిలిచిపోతారని పి.గన్నవరం నియోజకవర్గ వైఎస్సార్ సీపీ కోఆర్డినేటర్ గన్నవరపు శ్రీనివాసరావు అన్నారు. ముక్తేశ్వరం సెంటర్‌లో అయినవిల్లి మండల పార్టీ అధ్యక్షుడు మేడిశెట్టి శ్రీనివాస్ అధ్యక్షతన వైఎస్సార్ జయంతి పురస్కరించుకుని రాజశేఖరరెడ్డి విగ్రహానికి గన్నవరపు శ్రీనివాసరావు పూలమాలలు వేసి నివాళులర్పించారు. తొలుత స్థానికంగా ఉన్న అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేశారు. గన్నవరపు మాట్లాడుతూ రాజశేఖరరెడ్డి అనేక సంక్షేమ పథకాలు అందించి పేదల గుండెల్లో సుస్థిర స్థానం సంపాదించుకున్నారన్నారు. అనంతరం విలస న్యూలైఫ్ సెంటర్‌లో కుష్ఠు రోగులకు బ్రెడ్లు, పండ్లు, భోజనం పంపిణీ చేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు కుడుపూడి విద్యాసాగర్, మిండగుదిటి రాంబాబు, యడ్ల కిరణ్‌బాబు, కుసుమ సునీల్‌కుమార్, గుత్తుల నాగబాబు, ఎంపీటీసీ సభ్యులు, సర్పంచులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. అయినవిల్లి, నేదునూరు తదితర గ్రామాల్లోనూ వైఎస్సార్ జయంతి నిర్వహించారు.

అనుక్షణం ప్రజాహితం: గొల్లపల్లి సూర్యారావు

మలికిపురం: అనుక్షణం ప్రజాహితం.. ఇదే మాజీ సీఎం వైఎస్సార్ నైజమని మాజీ మంత్రి గొల్లపల్లి సూర్యారావు అన్నారు. రాజశేఖరరెడ్డి జయంతి పురస్కరించుకుని మలికిపురం ప్రధాన కూడలిలో పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అభిమానులు ఏర్పాటు చేసిన కేక్‌ను కట్ చేసి పంచారు. సూర్యారావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రజల కోసమే తన జీవితాన్ని అంకితం చేశారని, ఆయన అనుసరించిన మార్గం ప్రతి ఒక్కరికీ ఆదర్శమని అన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు కేఎస్ఎన్ రాజు, కటకంశెట్టి ఆదిత్య, కంచర్ల శేఖర్, గెడ్డం తులసీభాస్కర్, రాజ్యలక్ష్మి, కొప్పిశెట్టి సీతామహాలక్ష్మి, ముప్పర్తి త్రిమూర్తులు, కోళ్ళ వేణుప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

రాజోలులో..

రాజోలు: వైఎస్సార్ జయంతి పురస్కరించుకుని పొదలాడ, రాజోలు, తాటిపాక, శివకోడు, వేగివారిపాలెం, ములికిపల్లి, కూనవరం, చింతలపల్లి, కడలి గ్రామాల్లో వైఎస్సార్ విగ్రహాలకు ఆయా గ్రామ కమిటీల ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులర్పించారు. సంక్షేమ పథకాలు అమలు చేయడంలో వైఎస్సార్‌ని ఆదర్శంగా నిలిచారన్నారు. ఆయన బాటలోనే ఆయన తనయుడు, మాజీ సీఎం జగన్ మోహన్‌రెడ్డి రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారన్నారు. కొల్లాబత్తుల సతీష్‌బాబు, గ్రామశాఖ అధ్యక్షుడు లిఖితపూడి బుజ్జి, నాయకులు కంబాల చంద్రరావు, కామాడి సత్తిబాబు, గెడ్డం మున్నా, కోరుకొండ కమలాకర్, గెడ్డం సునీల్, దొమ్మేటి సోమరాజు తదితరులు పాల్గొన్నారు.

సఖినేటిపల్లిలో..

సఖినేటిపల్లి: ఆరోగ్య ప్రదాత వైఎస్సార్ అని ఎంపీపీ వీరా మల్లిబాబు, సర్పంచ్ గొల్లమందల చిట్టిబాబు, మండల కో ఆప్షన్ మెంబర్ బళ్ళ నోబుల్ ప్రభాకర్ అన్నారు. సఖినేటిపల్లి మార్కెట్ యార్డు వద్ద వైఎస్సార్ జయంతి సందర్భంగా ఆయన నిలువెత్తు విగ్రహానికి వారు పూలమాలలు వేసి నివాళులర్పించారు. నాయకులు కమిడి రాజీవ్ భూషణం, నల్లి బాలరాజు, రాపాక సూర్యప్రకాష్, కలగత రత్నరాజు పాల్గొన్నారు. అలాగే కేశవదాసుపాలెం కాలువ మొగ సెంటర్లో రత్నం మెమోరియల్ ఎస్సీ సంక్షేమ సంఘం పర్యవేక్షణలో గ్రామ శాఖ అధ్యక్షుడు యెనుముల చిట్టిబాబు ఆధ్వర్యంలో, అంతర్వేదిపాలెంలో రాయల్ యూత్ ఆధ్వర్యంలో, మోరి వెటర్నరీ ఆసుపత్రి ఆవరణలో జాన శంకరరావు ఆధ్వర్యంలో జయంతి నిర్వహించారు.

అంబాజీపేటలో..

అంబాజీపేట: వైఎస్సార్ అంటే సంక్షేమం, అభివృద్ధికి చిరునామాగా ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్నారని జెడ్పీటీసీ, వైఎస్సార్ సీపీ పి.గన్నవరం నియోజకవర్గ కో ఆర్డినేటర్ గన్నవరపు శ్రీనివాసరావు అన్నారు. అంబాజీపేటలో పార్టీ మండల శాఖ అధ్యక్షుడు విత్తనాల ఇంద్రశేఖర్ ఆధ్వర్యంలో వైఎస్సార్ జయంతిని ఘనంగా నిర్వహించారు. స్థానిక బస్‌స్టేషన్ వద్ద ఉన్న వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, కేకు కట్ చేసి అభిమానులకు పంచారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే పాముల రాజేశ్వరిదేవి, ఎంపీపీ దొమ్మేటి వెంకటేశ్వరరావు, జెడ్పీటీసీ బూడిద వరలక్ష్మి, పీకే రావు, కొర్లపాటి కోటబాబు, కుసుమ వరలక్ష్మి, పేరి శ్రీనివాస్, వాసంశెట్టి పెదబాబు తదితరులు పంపిణీ చేశారు.

మామిడికుదురులో..

మామిడికుదురు: వైఎస్సార్ కృషితోనే పోలవరం ప్రాజెక్టు సాకారమైందని మాజీ మంత్రి గొల్లపల్లి సూర్యారావు అన్నారు. రాజశేఖరరెడ్డి జయంతిని ఘనంగా నిర్వహించారు. మామిడికుదురులో వైఎస్సార్ విగ్రహానికి మాజీ మంత్రి గొల్లపల్లి సూర్యారావు పూలమాల వేసి నివాళులర్పించారు. రాజశేఖరరెడ్డి చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో పార్టీ నేతలు కటకంశెట్టి ఆదిత్యకుమార్, కూనపరెడ్డి రాంబాబు, నయనాల రామకృష్ణ, ఉమ్మల విష్ణు, కంచి శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు. నిరుపేదల ఆశాజ్యోతి దివంగత సీఎం వైఎస్సార్ అని పి.గన్నవరం నియోజకవర్గం కోఆర్డినేటర్ గన్నవరపు శ్రీనివాసరావు, మాజీ ఎమ్మెల్యే పాముల రాజేశ్వరీదేవి అన్నారు. రాజశేఖరరెడ్డి జయంతి సందర్భంగా నగరం గ్రామంలోని వైఎస్సార్‌విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. పార్టీ శ్రేణులు అక్కడ ఏర్పాటు చేసిన కేక్ కట్ చేశారు. ఆయా కార్యక్రమాల్లో పార్టీ నేతలు నెల్లి దుర్గాప్రసాద్, నీతిపూడి గణపతిరావు, కుసుమ శ్రీధర్, కడలి శ్రీనివాస్, జక్కంపూడి వాసు తదితరులు పాల్గొన్నారు.

ఆలమూరులో..

ఆలమూరు: అపర భగీరథుడు వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతిని వివిధ గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు. వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ తమ్మన శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఆయా గ్రామాల పార్టీ అధ్యక్షులు స్థానిక నేతలు, కార్యకర్తలతో కలసి ఈ జయంతి నిర్వహించారు. చెముడులంక, మూలస్థాన అగ్రహారం, మడికి, చొప్పెల్ల తదితర గ్రామాల్లోని వైఎస్సార్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అలాగే ఆలమూరులో ఎంపీపీ తోరాటి లక్ష్మణరావు, జెడ్పీటీసీ తోరాటి సీతా మహాలక్ష్మి, సర్పంచ్ నేలపూడి లావణ్య, గ్రామ కమిటీ అధ్యక్షుడు రావాడ సత్తిబాబు నేతృత్వంలో స్థానిక బస్టాండ్ వద్ద నెలకొల్పిన విగ్రహం వద్ద పార్టీ నేతలు వైఎస్ జయంతి వేడుకలు జరిపారు. అనంతరం గ్రామంలో సేవా సామాజిక కార్యక్రమాలు నిర్వహించారు. జొన్నాడలో నేతలు నాంద్ర నాగమోహన్‌రెడ్డి, తాడి మెహెర్ ఆదిత్యారెడ్డి, కట్టా శ్రీనివాసు ఆధ్వర్యంలో జయంతి వేడుకలు జరిగాయి.

జన హృదయ నేత వైఎస్సార్

కొత్తపేట: ప్రజల మదిలో జనహృదయ నేతగా నిలిచిన ఏకైక నాయకుడు మాజీ సీఎం వైఎస్సార్ అని జిల్లా పార్టీ ఎస్సీ విభాగం అధ్యక్షుడు గొల్లపల్లి డేవిడ్‌రాజు అన్నారు. కొత్తపేట మండలంలో గ్రామగ్రామాన జయం నిర్వహించారు. వైఎస్ విగ్రహాలకు పూలమాల వేసి, ఘనంగా నివాళులర్పించారు. స్థానిక పాత బస్టాండ్ సెంటర్లో వైఎస్సార్ విగ్రహానికి పార్టీ మండల శాఖ అధ్యక్షుడు ముత్యాల వీరభద్రరావు ఆధ్వర్యంలో డేవిడ్‌రాజు, ఎంపీపీ మార్గన గంగాధరరావు, జెడ్పీటీసీ సభ్యురాలు గూడపాటి రమాదేవి తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. స్థానిక ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు పాలు, పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ముసునూరి వెంకటేశ్వరరావు, ఎంపీటీసీ సభ్యులు పేపకాయల బ్రహ్మానందం, జిల్లా పార్టీ ఉపాధ్యక్షుడు గుత్తల శ్రీనివాస్, సెక్రటరీ యాక్టివిటీ షేక్ వలీబాబా తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు మోసాలపై ప్రజలను చైతన్యపర్చాలి

- రావులపాలెంలో బాబు ష్యూరిటీ–మోసం గ్యారంటీ
- పాల్గొన్న పార్టీ జిల్లా అధ్యక్షుడు చిర్ల జగ్గిరెడ్డి, జక్కంపూడి విజయలక్ష్మి



రావులపాలెంలో బాబు ష్యూరిటీ మోసం గ్యారెంటీ సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా అధ్యక్షుడు చిర్ల జగ్గిరెడ్డి తదితరులు

రావులపాలెం: ఎన్నికల్లో సూపర్ సిక్స్ హామీలు ఇచ్చి గెలిచాక వాటిని అమలు పర్చకుండా ప్రజలను చంద్రబాబు మోసం చేస్తున్న తీరుపై ప్రజలను చైతన్యపర్చాలని వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు చిర్ల జగ్గిరెడ్డి, అమలాపురం పార్లమెంట్ నియోజకవర్గం పరిశీలకురాలు జక్కంపూడి విజయలక్ష్మి పిలుపునిచ్చారు. స్థానిక శ్రీకృష్ణదేవరాయ కాపు కల్యాణ మండపంలో మంగళవారం కొత్తపేట నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి అధ్యక్షతన నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశం, బాబు ష్యూరిటీ–మోసం గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పార్టీ అమలాపురం పార్లమెంట్ నియోజకవర్గం పరిశీలకురాలు జక్కంపూడి విజయలక్ష్మి, కొత్తపేట నియోజకవర్గం పరిశీలకుడు సిరిపురపు శ్రీనివాసరావు హాజరయ్యారు. జగ్గిరెడ్డి మాట్లాడుతూ చంద్రబాబుకు ఎన్నికల ముందు ఒకలాగా ఎన్నికలు అయిన తర్వాత మరోలా ఉంటారన్నారు. హామీలను తుంగలో తొక్కి ప్రజలను మోసం చేయడం అలవాటన్నారు. రైతు పండించిన ధాన్యానికి గిట్టుబాటు ధర ఇవ్వడం లేదని, అలాగే రాష్ట్ర వ్యాప్తంగా 19 లక్షల 64 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం బకాయిలు ఉన్నాయన్నారు. సోషల్ మీడియాలో పోస్టులకు సుప్రీం కోర్టు ఒక జడ్జిమెంట్ ఇచ్చిందని కొన్ని విధివిధానాలు ప్రకటించిందన్నారు. ఎవరు పడితే వారు రెడ్ బుక్ రాజ్యాంగం అమలు చేస్తామని కేసులు పెడతాం, జైల్లో పెడతామంటే కుదరదన్నారు. కార్యకర్తలకు ఎటువంటి అన్యాయం జరిగిన వారికి పార్టీ తరపున అండగా ఉంటామన్నారు. అనంతరం బాబు ష్యూరిటీ మోసం గ్యారంటీ 45 రోజుల కార్యాచరణను వివరించారు. పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా క్యూఆర్ కోడ్ స్కానింగ్ నుంచి దశలవారీగా వీడియోలతో జగ్గిరెడ్డి వివరించారు. అలాగే మరో క్యూఆర్ కోడ్ స్కాన్ చేసి జగ్గిరెడ్డి వాట్సాప్ గ్రూప్‌లో జాయిన్ అవ్వాలన్నారు. ఇటీవల ప్రభుత్వ సాక్షి లాంటి చానళ్లను నిలిపివేస్తోందని దానికి ప్రత్యామ్నాయంగా వాట్సాప్ గ్రూప్ పెట్టామన్నారు. దీని ద్వారా పార్టీ కార్యక్రమాలు కార్యకర్తలకు తెలుస్తాయని వివరించారు. అలాగే కార్యకర్తల విషయంలో ఎటువంటి అన్యాయం జరిగిన పోలీసులు ఏ చర్యలు తీసుకున్న పోలీసు లాఠీ అయినా తూటా అయినా ముందు తమ మీద పడిన తర్వాతే కార్యకర్తల జోలికి వస్తుందన్నారు. అమలాపురం పార్లమెంటరీ నియోజకవర్గ పరిశీలకురాలు జక్కంపూడి విజయలక్ష్మి మాట్లాడుతూ కోనసీమ జిల్లాలో ఏ పార్టీ జెండా రెపరెపలాడితే ఆ పార్టీ రాష్ట్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని రానున్న రోజుల్లో వైఎస్సార్ సీపీ జెండా కోనసీమ 7 అసెంబ్లీ నియోజకవర్గాల్లో రెపరెపలాడాలన్నారు. రాజశేఖరరెడ్డి జయంతి రోజున చంద్రబాబు లాంటి మోసగాడు గురించి మాట్లాడవలసి వస్తుందంటే బాధగా ఉందన్నారు. అయినా చంద్రబాబు మోసాలు ప్రజలకు వివరించడం బాధ్యతగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. కొత్తపేట నియోజకవర్గ పరిశీలకుడు సిరిపురపు శ్రీనివాసరావు మాట్లాడుతూ జిల్లా అధ్యక్షుడు జగ్గిరెడ్డి ఆధ్వర్యంలో కార్యకర్తలు పార్టీని అధికారంలోకి తీసుకువచ్చేందుకు అహర్నిశలు శ్రమించాలన్నారు. జిల్లా మొత్తం జగ్గిరెడ్డి తిరిగితే కొత్తపేటలో మాత్రం కార్యకర్తలు ఆ భారాన్ని తమపై వేసుకుని జగ్గిరెడ్డికి కొంత భారం తగ్గించాలన్నారు.

అనంతరం చంద్రబాబు మోసాలపై తయారు చేసిన క్యూఆర్ కోడ్ పత్రాలను ప్రదర్శించారు. సమావేశంలో అముడా మాజీ చైర్మన్ గొల్లపల్లి డేవిడ్‌రాజు, జెడ్పీటీసీ సభ్యులు కుడిపూడి శ్రీనివాసరావు, గూడపాటి రమాదేవి, బోనం సాయిబాబు, తోరాటి లక్ష్మణరావు, కొత్తపేట ఎంపీపీ మార్గాన గంగాధరరావు, మండల కన్వీనర్లు తమ్మన శ్రీను, ముత్యాల వీరభద్రరావు, కనుమూరి శ్రీనివాసరాజు, మాజీ జెడ్పీటీసీ సభ్యులు సాకా ప్రసన్నకుమార్, బొక్కా వెంకటలక్ష్మి, సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

ఉద్యాన పంటలతో రైతులకు ఆదాయం

అంబాజీపేట: ఉపాధి హామీ పథకం ఆసరాగా ఉద్యాన పంటల సాగు చేపట్టడం ద్వారా రైతులకు ఆదాయం పెరుగుతుందని పి.గన్నవరం ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ అన్నారు. మాచవరం పంచాయతీ పరిధిలోని పోతాయిలంకలో, ముత్యాల సత్యనారాయణ కొబ్బరి తోటలో అంతర పంటగా కోకో మొక్కలను ఉపాధి హామీ పథకం ఏపీఓ ఏవీ కృష్ణ అధ్యక్షతన ఎమ్మెల్యే సత్యనారాయణ మంగళవారం నాటారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఉపాధి హామీ పథకాన్ని ఉద్యాన శాఖతో అనుసంధానం చేయటం వల్ల కోకో, ఇతర ఉద్యాన పంటల సాగులో రైతులకు నిర్వహణ వ్యయం తగ్గి ఆదాయం పెరిగే దిశగా ప్రభుత్వం పలు కార్యక్రమాలు చేపడుతోందన్నారు. అంబాజీపేట మండలంలోని 73.5 ఎకరాల్లో 41 మంది రైతులకు, 1,146 కోకో మొక్కలు పంపిణీ చేస్తున్నారని, ఇందుకు అవసరమైన రూ.73.06 లక్షలను రాష్ట్ర ప్రభుత్వం భరిస్తుందన్నారు. సిరులు కురిపించే కోకో సాగును వరి పంటకు ప్రత్యామ్నాయంగా రైతులు సాగుచేసి అధిక దిగుబడి సాధించాలన్నారు. కార్యక్రమంలో రైతు నాయకులు ముత్యాల జమీల్, సత్యనారాయణ, శిరిగినీడి వెంకటేశ్వరరావు, మైపాల తాతాజీ, కొర్లపాటి గోపి, గణపతి వీర రాఘవులు పాల్గొన్నారు.

సర్వీసులు క్రమబద్ధీకరించాలంటూ నిరసన

రాజోలు: సమగ్రశిక్ష కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులకు హెచ్ఆర్ పాలసీని అమలు చేయాలని కోరుతూ మంగళవారం రాజోలు ఎమ్మార్సీ కార్యాలయం వద్ద సంబంధిత ఉద్యోగులు నిరసన వ్యక్తం చేశారు. రాష్ట్ర జేఏసీ పిలుపు మేరకు మండల ఎమ్మార్సీ కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులు ప్లకార్డులు పట్టుకుని ఆందోళ చేపట్టారు. పనిభారం తగ్గించాలని, ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. పీఎఫ్, మెడికల్ సెలవులు, హెల్త్ కార్డులు, 62 ఏళ్ల వయస్సు వరకు ఉద్యోగ విరమణ పెంచాలంటూ నినాదాలు చేశారు.



రాజోలు ఎమ్మార్సీ కార్యాలయం వద్ద నిరసన వ్యక్తం చేస్తున్న కాంట్రాక్ట్ ఉద్యోగులు

మోరిలో..

సఖినేటిపల్లి: ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను తక్షణం అమలు చేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం మోరి జెడ్పీ ఉన్నత పాఠశాల స్టూడెంట్స్ కిట్స్ పాయింట్ వద్ద సమగ్రశిక్ష కాంట్రాక్ట్ ఉద్యోగులు నిరసన వ్యక్తం చేశారు. తమను రెగ్యులర్ చేయాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, హెచ్ఆర్ పాలసీ అమలు చేయాలని, మినిమం ఆఫ్ టైం స్కేల్ చేయాలని, సమ్మె కాలపు ఒప్పందాలను వెంటనే అమలు చేయాలని అంటూ ప్లకార్డులతో ఈ నిరసన వ్యక్తం చేశారు. అనంతరం ఉద్యోగులు మాట్లాడుతూ, ఎన్నో ఏళ్లుగా ఉద్యోగాలనే నమ్ముకున్న తమకు ప్రభుత్వం పూర్తి న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. తమ డిమాండ్లను నెరవేర్చాలని వారు స్లోగన్స్ ఇచ్చారు. రజనీకుమారి, లక్ష్మీబాయి, మాధురి, శాంతి, దివ్య, శ్రీనివాస్, సాగర్, రాజబాబు పాల్గొన్నారు.

మామిడికుదురులో..

మామిడికుదురు: సర్వ శిక్షాభియాన్‌లో పని చేస్తున్న తమ సర్వీసులను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేస్తూ ఎస్ఎస్ఏ ఉద్యోగులు మంగళవారం మామిడికుదురు ఎమ్మార్సీ వద్ద నిరసన తెలిపారు. రాష్ట్ర జేఏసీ పిలుపు మేరకు ఈ నిరసన కార్యక్రమం చేపట్టారు. డిమాండ్లతో కూడిన ప్లకార్డులు ప్రదర్శిస్తూ నిరసన తెలియజేశారు. నిరసన అనంతరం ఎమ్మార్సీ కార్యాలయంలో డిమాండ్లతో కూడిన వినతి పత్రం ఇచ్చారు.

ప్రజలకు సమాచారం ఇవ్వడంలో అధికారులు విఫలం

అంబాజీపేట: గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న ప్రజలకు మెరుగైన సేవలందించడంతో పాటు ప్రభుత్వ సమాచారం ఇవ్వడంలో అధికారులు విఫలమవుతున్నారని తక్షణమే అప్రమత్తంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని పి.గన్నవరం ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ అన్నారు. అంబాజీపేట మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ దొమ్మేటి వెంకటేశ్వరరావు అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం మంగళవారం జరిగింది. ఎమ్మెల్యే సత్యనారాయణ మాట్లాడుతూ ముఖ్యంగా రెవెన్యూ శాఖకు సంబంధించి గ్రామాల్లో వీఆర్వోలు ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని, ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలందించాలని సూచించారు. ప్రజాప్రతినిధులకు, సామాన్య ప్రజలకు ఎటువంటి సమాచారం ఇవ్వకుండా, సేవలందించకుండా, సమస్యలను పరిష్కరించకుంటే అధికారులు ఎందుకు ఉన్నారన్నారు. ప్రభుత్వం నుంచి వచ్చే సంక్షేమ పథకాలను ప్రజలకు



అంబాజీపేట మండల సమావేశంలో సమస్యలు వివరిస్తున్న ఎంపీటీసీల సమాఖ్య అధ్యక్షుడు ప్రశాంత్

చేరవేసే విషయంలో స్థానిక ప్రజాప్రతినిధులకు తప్పకుండా తెలియజేయాలన్నారు. అంబాజీపేటలో గంజాయి అక్రమ రవాణా సాగుతుందని దానిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి చర్యలు తీసుకునేలా పోలీసులను ఆదేశించామన్నారు. పలు సమస్యలపై పలువురు సర్పంచ్‌లు, ఎంపీటీసీలు ప్రశ్నలు సంధించి అధికారుల నుంచి సమాధానాలు రాబట్టారు. సమావేశంలో జెడ్పీటీసీ బూడిద వరలక్ష్మి, ఎఫ్ఏసీ ఎంపీడీఓ ఎఎల్. నరసింహం, డిప్యూటీ ఎంపీడీఓ కె.శ్రీనివాస్, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, అధికారులు పాల్గొన్నారు.